# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రంగారెడ్డి జిల్లా వాసి

## -ఆకులమైలారంలో జన్మించిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



**రంగారెడ్డి అర్బన్, ఆగష్టు19, ప్రభాతవార్త:-** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రంగారెడ్డి జిల్లా వాసి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి ఏకగ్రీవంగా ప్రకటించారు. ఆయన జిల్లాలోని కందుకూరు మండలంలోని ఆకుల మైలారంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులుఅనసూయమ్మ లక్ష్మీనారాయణరెడ్డి దంపతుల మొదటి సంతానంగా సుదర్శన్‌రెడ్డి 8 జూలై 1946లో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య గ్రామీన గ్రామీన ప్రాతంలో సాగించారు. ఉన్నత విద్య రిఫాయం పాఠశాలలో పూర్తిచేశారు. ఇంటర్ విద్యా వివేకవర్ధిని కళాశాలలో చదివారు. ఉన్నత విద్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ, ఎల్, ఎల్, బి పూర్తి చేశారు. ఆయన 1971 న్యాయవృతి చేపట్టి సేవలందించారు. 1988-90వరకు ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ సలహాదారుగా పనిచేశారు. అనంతరం 1990-91 కేంద్ర ప్రభుత్వ సలహాదారుడిగా పనిచేశారు. 1991-95 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ సలహాదారుడిగా పనిచేశారు. 1995-2005 వరుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి పని చేశారు. 2005-07 వరకు గోహాతి హైకోర్టు న్యాయ మూర్తిగా సేవలు అందించారు. 2007-11 వరకు సుప్రీం కోర్టు జడ్జిగా పనిచేశారు. గోవా లోకయుక్త సేవలను అదించిన తొలి వ్యక్తి జస్టిస్ బూచిరెడ్డి సుదర్శన్‌రెడ్డి. ఆయన ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి కావడంతో తెలుగు రాష్ట్రలలో రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# యూరియా కొరత రాకుండా చూడండి : ఎమ్మెల్యే కసిరెడ్డి

## -జిల్లా వ్యవసాయ అధికారికి సరఫరా చేయాలని ఆదేశం

**మాడ్గుల, ఆగష్టు19, ప్రభాతవార్త:-** మాడ్గుల మండలంలోని రైతులకు యూరి యా కొరత రాకుండా చూడాలని వ్యవ సాయాధికారులను జిల్లా వ్యవసాయ అధికారిని గీత ను ఆదేశించారు. మాడ్గుల మండలం లో యురుయా కొరత ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా వ్యవసాయ అధికారి గీతతో మాట్లాడి తక్షణమే మండలం లోని పిఎస్ ఎస్ రైతు అగ్రో సెంటర్లకు యూరియా సరఫరా చేయరని ఆదేశించారు. మండలం లో అత్యధికంగా పత్తి, వరి సాగు చేసినట్లు తెలిపారు. మండలం కేంద్రాల్లో యూరియా తక్కువగా అందించారని తెలిపారు.

# మారని సర్కార్ ఉద్యోగుల తీరు

## -ఒకవైపు ఎసిబి దాడులు

## -మరోవైపు దర్జాగా లంచాలు



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** నెలకు వేల రూపాయల వేతనం, ఇంక్రిమెంట్లు, ఇతర భత్యాలు తీసుకుంటున్నా చాలామంది ప్రభుత్వ ఉద్యోగుల తీరు మారడం లేదు. లంచాలకు రుచి మరిగిన కొందరు సర్కారీ ఉద్యోగులు ఏసీబీ దాడులను కూడా లెక్క చేయకుండా తమ అవినీతి దందా సాగిస్తున్నారు. అరె.. మొన్నటికి మొన్న కలెక్టరేట్‌లో రెవెన్యూశాఖ మహిళా ఉద్యోగి ఏసీబీకి చిక్కిన సంఘటన మరవక ముందే తాండూరు మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. కొద్ది రోజుల్లో ఆయన పదవి విరమణ కానున్నా లంచాలను మాత్రం యథేశ్చగా కొనసాగిస్తున్నారు. గతంలో ఆయన ఆసరా పింఛన్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిపోయారు. అయితే, తనకున్న పలుకుబడిని ఉపయోగించి మళ్లీ తాండూరు మున్సిపాలిటీకే వచ్చారు. రమేష్ సొంత ఊరు తాండూరులోనే 80 శాతం విధులు నిర్వహించడం గమనార్హం. ఐదారు నెలల క్రితమే ధారూరు సబ్ ఇన్స్‌పెక్టర్ వేణుగోపాల్‌గౌడ్ అడ్డంగా దొరికిపోయిన సంఘటన విధితమే. ఇలా జిల్లాలో ఇటీవల కాలంలో ఏసీబీ దాడులు విపరీతంగా పెరిగినా ప్రభుత్వ ఉద్యోగుల్లో భయం ఎక్కడా కనిపించడం లేదు. అవినీతికి చిరునామాగా మారిన పురపాలక, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాలు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, పోలీసు, మైనింగ్ తదితర విభాగాలపై ఏసీబీ నిఘా ఉన్నా ఉద్యోగులు ఖాతరు చేయడం లేదు. ఏసీబీకి పట్టుబడితే రెండు మూడేండ్లలో తిరిగి ఉద్యోగంలో చేరతామని, అడ్డంగా సంపాదించిన ఆస్తులతో శేష జీవితం గడుపుతామనే భావన వారిలో కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖల్లో సాధారణ పౌరులకు సకాలంలో సరైన సేవలు అందడం లేదని తెలుస్తున్నది. మున్సిపాలిటీల్లో మరణ ధృవీకరణ జారీ చేసేందుకు చేతులు చాచుతున్నారు. కొత్త ఇంటికి నెంబర్ కేటాయించాలన్నా, ఆస్తి మార్పిడి జరగాలన్నా, ఆస్తి పన్ను చెల్లింపుల్లో సెటిల్‌మెంట్లు చేసేందుకు భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయి. మంగళవారం ఏసీబీ అధికారులు మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డికి కాల్ చేయగా ఫోన్ స్విచాఫ్ చేసి ఎక్కడికో వెళ్లిపోయారు. అంటే కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు అవినీతిలో భాగస్వాములు అవుతున్నారని తెలుస్తున్నది. వివిధ ప్రభుత్వ శాఖల్లో స్థానిక ఉద్యోగులు ఏండ్ల తరబడి తిష్టవేసి విధులు నిర్వహించడం వల్ల అవినీతికి అధికంగా ఆస్కారం ఏర్పడుతోంది. బదిలీ కాకుండా రాజకీయ నాయకులను ఆశ్రయిస్తున్నారు. 'ఎన్నికల్లో ఇన్ డైరెక్ట్‌గా మీకు సపోర్ట్ చేశాం సార్., మళ్లీ ఎలక్షన్లలో సపోర్టుగా ఉంటాం సార్' అంటూ పలువురు ఉద్యోగులు అంటున్నారని రాజకీయవర్గాలు బహిరంగంగానే అంటున్నాయి. విధులు సక్రమంగా నిర్వహించకుండా రాజకీయ నేతల ఇండ్ల వద్దనే పడిగాపులు కాస్తున్న ఉద్యోగుల గురించి కూడా విమర్శలు వస్తున్నాయి. గతంలో ఉన్నతాధికారులు ఇలాంటి వాటిపై సీరియస్‌గా తీసుకునేవారు. కానీ కాలక్రమేణా వారు కూడా మౌనం వహిస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగాల్లో పర్సెంటీజీల కోసం కాంట్రాక్టర్లను పీడిస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. పలు పోలీసుస్టేషన్లలో కేసు పరిష్కారం పేరిట డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తరచూ నిర్వహించే క్రైమ్ మీటింగ్‌లలో ఈ వసూళ్ల గురించి ఉన్నతాధికారులు ప్రశ్నించడం లేదని తెలుస్తున్నది. జిల్లాలో పలు పోలీసుస్టేషన్‌లపై అనేక ఆరోపణలు వచ్చినా విచారణ చేపట్టిన దాఖలాలు లేవు. గతంలో చిన్న ఆరోపణలు వచ్చినా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసేవారు. విచారణ అనంతరం చర్యలు తీసుకునేందుకు వెనకాడేవారు కాదు. తెలంగాణ వచ్చిన తర్వాత అలాంటి పరిస్థితులు కనిపించడం లేదని ప్రజలు అనుకుంటున్నారు.

### గతంలో కాళప్ప.. ఇప్పుడు ఇర్షాద్

ఏసీబీ అంటే గతంలో వివిధ ప్రభుత్వశాఖల్లో చాలా హడల్ ఉండేది. వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్‌పేటకు చెందిన కాళప్ప అనే యువకుడు పలుమార్లు అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించారని, సుమారు పదేండ్ల పాటు ఆయన పేరు చెబితేనే అవినీతి అధికారులు, సిబ్బంది భయపడుతుండే వారు. కొంతకాలంగా తాండూరులో బీఆర్ఎస్ నాయకుడు ఇర్షాద్ కూడా పలువురు అవినీతిపరులను ఏసీబీకి పట్టించారని తెలిసింది. లోగడ సబ్‌రిజిస్ట్రార్‌ను, తాజాగా మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్‌ను పట్టించడంలో కీలకపాత్ర పోషించినట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు

## -మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

రానున్న ఖరీఫ్ సీజన్ 2025-2026కు సంబంధించి రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయటానికి ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 14వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాటికి అవసరమైన ఖాళీ సంచుల సమీకరణ, పిపిసిల వద్ద తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, షెడ్ల ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, మిల్లుల వద్ద గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు సిద్దంగా ఉంచటం వంటి వాటిపై, రైతులకు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండ వరిధాన్యంను విక్రయించుకునే విధంగ పారదర్శక చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ఆయా అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సరైన అవగాహన కల్పించి, క్రమపద్దతిలో టోకెన్లు జారీ చేయాలని, సివిల్ సప్లయి శాఖ అధికారులు మిల్లర్లతో సమన్వయం చేస్తూ వరిధాన్యం రవాణా, నిల్వలలో ఎటువంటి సమస్యలు రాకుండ చూసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు ఇస్తూ తేమ 17శాతం లోపే ఉండేలా వరిధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని, అధిక తేమ ఉన్న పంటను తీసుకరావటం వల్ల రైతులకు నష్టాలు కలగవచ్చని వారికి అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎల్.సుగుణబాయి, సివిల్‌సప్లయి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ, జిల్లా సహకార శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది..సోకు రాష్ట్ర సర్కారుది..

## -బిజెపి అధికారంలోకి వస్తే..వికారాబాద్‌ను అనంతగిరి జిల్లాగా పేరు మార్పు..

## -బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రారావు

**వికారాబాద్, ఆగష్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అభివృద్ధి పనులకు నిధులు కేంద్రం ఇచ్చినవేనని, రాష్ట్ర సర్కారు చేసిందేమి లేదని, సొమ్ము కేంద్రానిదైతే..సోకు కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్న చందంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచంద్రారావు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తేజ ఫంక్షన్ హాల్లో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపి అధికారంలోకి వస్తే వికారాబాద్ జిల్లా ను అనంతగిరి జిల్లాగా పేరు మారుస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లాలో బీజేపి బలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో బీజేపి నాయకులు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల ు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. వికారాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధి ప నులకు కేంద్రప్రభుత్వం నుండి వచ్చే నిధుల ద్వారానే జరుగుతున్నాయే తప్పా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు సమకూర్చడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలను తప్పుదోవ పట్టించడం జరుగుతుందన్నారు. ఎన్నో విధాలుగా ప్రజలను మో సం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్‌ను ప్రధానీ మోదీ అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి బూటకపు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో మళ్లీ యూరియా కోసం రైతులు లైన్లలో నిలబడే పరిస్థితి దాపురించిందన్నారు. మంత్రులు కూడా యూరియా అందుబాటులో లేదని చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. సకాలంలో రైతులకు ఎరువులు అందించే కార్యాచరణ లేకపోవడంతో కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం రెండు సంవత్సరాలకే ప్రజలకు ఆ పార్టీపై విరక్తి చెందారని, ఇక ముందు కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం తథ్యమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి విఫలం అయ్యిందని, దీనిని బీజేపి నాయకులు ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి కార్యకర్త గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్రాన్నికి విడుదల చేస్తున్న నిధుల వివరాలు ప్రజలకు వివరించాలన్నారు. అప్పు డే బీజేపి పార్టీ మరింత బలపడే అవకాశం ఉంద న్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపి నాయ కులు గెలువాలని అందుకుగాను ప్రతి ఒక్క నాయకుడు సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ జిల్లా అధ్య క్షులు ప్రహ్లదరావు, మాధవరెడ్డి, సదానంద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శివరా జ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, బీజేపీ సీనియర్ నాయకులు కె.పి.రాజు, పాండుగౌడ్, విజయ భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మోత్కుపల్లిలో భారీ వర్షానికి కూలిన ఇల్లు



మోత్కుపల్లి గ్రామంలో ఏడాతేరపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూలిన పెద్దగోల్ల బాలమణి, ఇల్లు,

**కోట్‌పల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త;** గత రెండు మూడు రోజుల నుంచి ఏడాతేరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన పెద్దగోల్ల బాలమణి, ఇల్లు మంగళవారం నాడు మధ్యాహ్నం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గత 40, సంవత్సరాల కింద ఇల్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. తమకు ప్రభుత్వమే నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు,

# ఆశాలకు ప్రతినెల వేతనాలు అందజేయాలి...



వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు, ఆశాకార్యకర్తలు

**శంకర్ పల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆశాలకు ప్రతినెల వేతనాలు అందజేయాలని ఆశ యూనియన్ మండల కోశాధికారి స్వప్న అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ శంకర్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పి హెచ్ సి లో వైద్యాధికారులకు జులై నెల పారితోషకాలు చెల్లించాలని వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు జులై నెల పారితోషకాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ పోషణ కష్టంగా మారిందని వెంటనే రాష్ట్ర వైద్యాధికారులు ఆశా కార్యకర్తల జులై నెల పారితోషకాలు చెల్లించాలని అలాగే ఆగస్టు నెల పారితోషకాలు ఆలస్యం కాకుండా ప్రతి నెల ఒకటవ తారీఖున చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అందించే తక్కువ పారితోషకాలు సమయానికి ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను ఇబ్బందుల పాలు చేయడం సరికాదన్నారు ప్రభుత్వం వెంటనే జులై నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన పోవడం నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల ఆశా కార్యకర్తలు అమూల్య, వరలక్ష్మి, అమృత, లావణ్య, జ్యోతి ,వెంకటమ్మ, సుకన్య, లలిత, ప్రమీల, యాదమ్మ, కృష్ణవేణి, యాదమ్మ, అశ్వి త తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం ప్రేమికుడి ఇంటి ముందు బైఠాయించిన యువతి



ప్రేమికుని ఇంటిముందు నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించిన యువతి

**నందిగామ ఆగస్టు 19 ప్రభాతవార్త**

పెళ్లి చేసుకుంటానని నమ్మించి .. పసుపుతాడు కట్టి వాడుకొని వదిలేశాడని ఓ యువతి(21) ప్రియుడి ఇంటిముందు బైఠాయించిన సంఘటన నందిగామ మండల కేంద్రంలో మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. జరిగిన ఉదంతంపై.. బాధితురాలు ప్రవల్లిక, (21) తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ గ్రామానికి చెందిన కొమ్ము గణేష్(20) తాను ప్రేమించుకున్నామని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పసుపు కొమ్ము తాడు కట్టాడని, గత కొన్నేళ్లుగా వాడుకొని ఇప్పుడు పెళ్లి చేసుకోనని మొండి కేశాడని ఆరోపిస్తూ కన్నీరు మున్నీరయింది. నాకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదలని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రేమికుడి ఇంటి ముందు బైఠాయించింది. జరిగిన ఘటనపై గణేష్ ను వివరణ కోరగా నేను ప్రేమించింది వాస్తవమేనని, చదువు పూర్తి అయ్యాక పెళ్లి చేసుకోవడానికి నాకు కొంత గడువు ఇవ్వమని చెప్పిన ఆమె నన్ను బజారు కిడ్చి మా పరువు ప్రతిష్టలను దిగజార్చిందని, ఇప్పుడు పెళ్లి చేసుకోనని చెప్పుకొచ్చారు. యువతికి జరిగిన అన్యాయంపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను వివరణ కోరగా యువతి ఫిర్యాదు చేసి కేసువద్దని ఇచ్చిన ఫిర్యాదును అప్పుడే వెనక్కి తీసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రేమికుల వ్యవహారంలో రాజకీయాలు పెద్దన్న పాత్ర వహించడంతో వారిద్దరికీ ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారి ఎవరు బలికానున్నారో వేచి చూడాల్సిందే.

# ఉపకారం చేస్తే ఊపిరి తీసింది

## -ఈదులపల్లిలో ఉరి వేసుకొని మహిళ మృతి

**నందిగామ ఆగస్టు19 ప్రభాతవార్త**

ఆపద సమయంలో ఉన్న ఓ వ్యక్తికి సహాయం చేసిన పాపానికి ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు దారి తీసిన సంఘటన మంగళవారం నందిగామ మండలంలోని ఈదులపల్లి గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది. సంఘటన వివరాలకు వెళితే సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కథ్నన మేరకు.. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన భార్యాభర్తలు ఇద్దరు ఉపాధి కోసం నందిగామ మండలం కొచ్చి ఈదులపల్లి గ్రామ శివారులో ఫామ్ హౌస్ లో పని చేస్తున్నారు. వీరికి సంబంధించిన బంధువుల్లో ఒకరు ఆపదలో ఉన్నారని , డబ్బులు పంపించాలని ద్రుపద రాణిని(22) ఫోన్లో ప్రాధేయపడ్డారు. మానవత దృక్పథంతో ఆమె భర్తకు చెప్పకుండ ఫోన్ లో ఆన్లైన్ ద్వార డబ్బులు పంపించింది. ఇది తెలిసిన భర్త మండిపోయి మన దగ్గర్నే డబ్బులు లేవు మరొకరికి ఎందుకు సహాయం చేశావని ఆమెపై చెయ్యి చేసుకున్నాడు. దీంతో మనస్థాపనకు గురైన ఆమె బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన భర్త భయాందోళనతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి అపస్మారక స్థితిలోపడి ఉండగా అక్కడే ఉన్నవారు చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఒకవైపు తల్లి.. మరోవైపు తండ్రి చావు బతుకుల మీద కొట్టుమిట్టాడడం అభం శుభం తెలియని పసి బాలుడు అనాథగా మిగలడం చూపర్లను కంటతడి పెట్టించింది. ఈ సంఘటనపై మృతురాలు బంధువు సుశీల బాబు వాగుమోరే ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో ఏఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించిన విద్యుత్ సిబ్బంది

## -కేబుల్స్ కట్‌తో మూగబోయిన టీవిలు

## -అంతరాయంలో ఇంటర్‌నెట్ సేవలు



శామీర్‌పేటలో విద్యుత్ స్థంభాలకు ఉన్న టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను తొలగించిన విద్యుత్ సిబ్బంది

**శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

విద్యుత్ శాఖల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ స్థంభాలకు ఉన్న టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను మండల కేంద్రమైన శామీర్‌పేటలో విద్యుత్ సిబ్బంది పెద్ద ఎత్తున వాటిని తొలగించారు. మంగళవారం శామీర్‌పేటలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని విద్యుత్ స్థంభాలకు ఉన్న టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను తొలగించారు. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఉప్పల్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్‌షాక్ ప్రమాద సంఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ దక్షిణ డిస్కం సిఎండి, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నగరంలో, జిల్లాలో ఉన్న విద్యుత్ స్థంభాలకు ఉన్న టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లు ఉండటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నట్లు వెంటనే విద్యుత్ స్థంభాలకు ఉన్న వాటిని తొలగించాలని ఆదేశాలు రావటంతో ఈ క్రమంలో మండల కేంద్రమైన శామీర్‌పేటలో ముందుగా టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను విద్యుత్ సిబ్బంది తొలగించారు. దీంతో శామీర్‌పేటలో విద్యుత్ సిబ్బంది టివి, ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను తొలగించటంతో కేబుల్ కనెక్షన్ ద్వారా ఉన్న టీవిలు, ఇంటర్‌నెట్ సేవలు (వైఫయి) పూర్తి కట్ కావటంతో చాలా ఇళ్లలో టీవిలు, ఇంటర్‌నెట్ కేబుల్ సేవలు పూర్తిగా నిలిచిపోవటంతో టివిలు, ఫోన్లు, ఇంటర్‌నెట్ కేబుల్ ద్వారా వాడుతున్న వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యకు పరిష్కారం ఎలా అనేది అయోమయంగా మారింది. మరీ తదుపరి చర్యలు ఎలా ఉంటాయనేది కేబుల్ ఆపరేటర్లు ఎలా సేవలు అందిస్తారు అనేది ప్రశ్నార్థకంగ మారింది. ఉప్పల్ రామంతాపూర్ ప్రాంతంలో జరిగిన విద్యుత్ షాక్ సంఘటన జిల్లా వ్యాప్తంగా ప్రభావం పడిందని స్పష్టం అవుతుంది. కేబుల్ ఆపరేటర్లు ఏమైనా ప్రత్యామ్నాయమార్గాల ద్వారా ఇంటర్‌నెట్ సేవలు అందిస్తారు అనేది వేచి చూడాల్సిందే మరీ..

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**సిర్గాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో లంబోదరుడిని ప్రతిష్ఠాపన చేసుకునే మండపాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలని ఎస్ఐ మహేష్ మండల ప్రజలకు సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించిన ఆన్‌లైన్‌లో మండపం వివరాలను పొందుపర్చి అనుమతి పొందాలని సూచించారు.

## శ్రీపద్మనాభస్వామి ఆలయంలో అన్నదానం

**చౌటకూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చక్రియాల్‌లో కొలువున్న శ్రీపద్మనాభస్వామి ఆలయంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్తులతోపాటు పరిసరగ్రామాలనుంచి భక్తులుచేరుకుని ఆలయ అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు (అన్నదానం) అందచేశారు.

## పత్తిపంటలను పరిశీలించిన ఎడిఎ

**మనూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండలంలో అధికవర్షాలు కురుస్తున్న నేపధ్యంలో రైతులు సాగుచేసుకుంటున్న పత్తి, పెసర, సోయ పంటలను మంగళవారం ఎడిఎ నూతన్ కుమార్ వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని మాయికోడ్‌లో రైతులు పండిస్తున్న పత్తి పంటను పరిశీలించిన ఎడిఎ నూతన్‌కుమార్ రైతులకు పలుసూచనలు చేశారు. పంటల అధిక దిగుబడికి వర్షాలు కురుస్తున్నందున ఎరువులవినియోగం వాయిదా వేసుకోవాలని, వర్షాలు తగ్గాక ఎరువులను వేసుకోవాలన్నారు. మందుల పిచికారి సమయంలో ట్రిబుల్19 మందు కలిపి పిచికారి చేయాలన్నారు. పంటలకు సోకిన తెగులునివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎఓ మహేష్‌చౌహాన్, ఎఈఓలు సంగమేశ్వర్, ప్రవీణ్, రైతులు శేరి సంగన్న, గాండ్ల రాజ్‌కుమార్, నాగేందర్‌రావు, నర్సింలు, వైజనాథ్ తదితరులు ఉన్నారు.

## నల్లవాగు ద్వారా 10 చెరువులను నింపుతాం

**-విలేకరులతో ఇరిగేషన్ ఈఈ సుందర్**

**సిర్గాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
నల్లవాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా పది చెరువులను నింపడం జరుగుతుందని ఇరిగేషన్ ఈఈ డి.సుందర్ అన్నారు. మంగళవారం నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుందర్ మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా 6030 ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు 80శాతం పనులు పూర్తి చేసినట్లు, మిగిలిన 20 శాతం సిసి నిర్మాణ పనులను వేయాల్సి ఉందని సుందర్ పేర్కొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**-నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం**

**నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
రానున్న వినాయకచవితి పండుగ సందర్భంగా నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ పట్టణంతోపాటు గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తుచేసుకొని అనుమతి పొందాలని నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం తెలిపారు. మంగళవారం ఆయన పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొని పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు కాపీ సమర్పించాలన్నారు. ప్రధాన రోడ్లలో మండపాలను ఏర్పాటు చేయవద్దని, రహదారులను క్లియర్‌గా ఉంచాలన్నారు, విద్యుత్ కనెక్షన్ సురక్షి తంగా అమర్చాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైనచర్యలు తీసుకోవా లన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712657897కు ఫోన్‌చేసి అలాగే గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కు ఫోన్‌చేసి సమాచారంతెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలీసుల తక్షణ సహాయం కోసం డయల్ 100కి కాల్‌చేసి ఉపయోగించుకోవాలని ఎస్ఐ బి.లింగం వెల్లడించారు.

## ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కదారి**



శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

**కౌడిపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ఆశావర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, పదోన్నతులు బీమా, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగభద్రత తదితరసమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కదారి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కౌడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఆశావర్కర్ల నిరవధికసమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్యామల, మంజుల, చెన్నమ్మ, అనురాధ, మంజుల, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే



నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండలంలోని నల్లవాగు ప్రాజెక్టును మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రాజెక్టులోకి ఏ మేరకు వరద నీరు చేరుకుందో ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు మెయిన్ కాలువ ద్వార పంట సాగుకు నీటి ఎమ్మెల్యే అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, సిడిసి మాజీచైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీసర్పంచ్‌లు, నాయకులు పండరిరెడ్డి, శ్రీనుపాటిల్, మోహన్‌రెడ్డి జిత్తురెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మామిడితోటల పునరుద్ధరణపై వీడియో కాన్ఫరెన్స్

**సదాశివపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మద్దికుంట రైతువేదికలో పాత మామిడితోటల పునరుద్ధరణమీద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా మామిడిలో చేపట్టవలసిన కొమ్మ కత్తిరింపులమీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఆయిల్‌పామ్ పంటల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా పండ్లు, కూరగాయలు, పూలను పెంచే రైతులకు ఉద్యానశాఖ రాయితీలు అందిస్తుందని తెలిపారు. ఆయిల్‌పాం సాగుకు ఎకరానికి 50వేల రూపాయల సబ్సిడీని అందిస్తుందని సదాశివపేట ఉద్యాన అధికారి సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, ఉద్యాన విస్తరణ అధికారి సతీష్, ఆయిల్‌పాం అధికారి ఈశ్వర్ పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**-పోలీసుల పహారాలో యూరియా బస్తాల పంపిణీ**



యూరియా కోసం మన గ్రోమోర్ వద్ద పోలీసుల పహారాలో బారులు తీరిన రైతులు

**నర్సాపూర్ ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ఈఖరీఫ్ సీజన్లో రైతులు పంటలు వేసి యూరియా ఎరువులు వేసే సమయం రాగానే యూరియా ఎరువుల కొరత నెలకొంది. దీంతో నర్సాపూర్ పట్టణంలోని మన గ్రోమోర్ వద్ద గత వారం రోజుల నుంచి నో స్టాక్ అని పెట్టినా రైతులు వారం రోజులు నుంచి యూరియా ఎరువుల కోసం తిరుగుతూనే ఉన్నారు. ఈ మేరకు మంగళవారం నర్సాపూర్ మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో యూరియా ఎరువు వచ్చిందని గ్రామాల రైతులకు తెలియగానే రైతులందరూ వచ్చి యూరియా ఎరువుల కోసం మన గ్రోమోర్ ఎరువుల దుకాణం ముందు క్యూలో బారులు తీరారు. కిక్కిరిసి ఉన్న రైతుల యూరియా కోసం ఎగబడుతున్న రైతులను సముదాయించడానికి పోలీసులను నిఘా ఉంచారు. ఈమేరకు పోలీసుల పహారాలో రైతులకు యూరియా ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో యూరియా కోసం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొనే వారం కాదని ప్రస్తుత ప్రభుత్వం యూరియా ఎరువుల కొరత సృష్టించడంతో రైతులకు యూరియా ఎరువులు దక్కకుండా ఉన్నాయన్నారు. ఆరుగాలం కష్టించి వరి పంటలను వేస్తే యూరియా ఎరువుల కొరతతో తాము మరింతగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ పట్టణంలో యూరియా ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నర్సాపూర్ ప్రాంతానికి కావలసిన యోగ ఎరువులను పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## డవ్వూర్ పాఠశాల ముందు విద్యార్థుల నిరసన



పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, పోషకులు

**మనూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని డవ్వూర్ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై పంపిన ఉపాధ్యాయులు విఠల్‌రెడ్డిని తిరిగి పాఠశాలకు రప్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు, పోషకులు నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారన్న నమ్మకంతో తమ చిన్నారులను పాఠశాలకు పంపిస్తున్నామని, ఉపాధ్యాయులు లేని పాఠశాలకు తమ చిన్నారులను పంపితే ఒనగూరే ప్రయోజనం ఏమిటని అధికారులను పోషకులు ప్రశ్నించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని తిరిగి పాఠశాలకు పంపాలని లేకుంటే తమచిన్నారులకు టిసిలు అందచేస్తే ఇతరపాఠశాలల్లో చేర్పించుకుంటామని పోషకులు పేర్కొంటున్నారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులతో మెరుగైన విద్యను ఎలా అందిస్తారని పోషకులు విద్యాధికారులను ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బదిలీపై పంపిన ఉపాధ్యాయుడిని తిరిగి పాఠశాలకు పంపాలని డిమాండ్ చేశారు.

## కొండచిలువను రక్షించిన అటవీ అధికారులు



చేపలవలలో చిక్కిన కొండచిలువను రక్షించిన అటవీ అధికారులు

**నర్సాపూర్ ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ఇటీవల భారీగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మంగళవారం నర్సాపూర్ రాయరావు చెరువులోకి ఒక కొండచిలువ కొట్టుకు వచ్చింది. ఈమేరకు మత్యకారులు రాయరావు చెరువులో వేసిన చేపల వలలో ఒక కొండచిలువ వచ్చి చిక్కింది. ఈ సమాచారం తెలుసుకున్న నర్సాపూర్ అటవీ శాఖ అధికారులు స్పందించి రేంజ్ అధికారి అరవింద్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ సహకారంతో రక్షించారు. ఈనేపధ్యంలో చేపల వలలో చిక్కిన కొండచిలువను ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ అధికారులు పట్టుకొని అటవీశాఖ అధికారుల అధ్వర్యంలో సంరక్షణ కేంద్రానికి పంపించారు. ఈ స్నేక్ రెస్క్యూ ఆపరేషన్ కార్యక్రమంలో నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్‌తోపాటు సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, బీట్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, అదేవిధంగా బెస్ట్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
సంగారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలు గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. మొత్తం 1719000 రూపాయల విలువ గల 67 చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. మధ్యవర్తి లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సూచించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, కార్యదర్శి గోవర్ధన్, వరకుమార్, వివిధగ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల తీరుపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**అల్లాదుర్గం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవడంలో విఫలం అయినందునే వర్షాకాలంలో చెరువులకు గండ్లు పడుతున్నాయని, పంట పొలాల్లోకి వరద నీరు చేరుకుని పంటలను నాశనం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం మండలకేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టికుంట చెరువుకుంట చెరువుకట్ట తెగిపోయినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెరువును, రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. చెరువులకు గండ్లుపడినా, వర్షాలతో పంటలు నీటమునిగినా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంతవరకు స్పందించకుండా ఉండటం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి గండిపడిన చెరువులకు మరమ్మతులు చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పి.నర్సింలు, మండల నాయకులు అంజియాదవ్, సూర్యకుమార్, దశరథ్, మోహన్‌రాథోడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్‌లకు కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలి

**-ఉద్యోగ భద్రత కల్పించాలి, సౌకర్యాలు సమకూర్చాలి**

**-ఆశవర్కర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి**



ఆశావర్కర్స్ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

**జహీరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్‌లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌తో పాటు ప్రతి నెల వేతనాలు అందేలా చూడాలని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని భీంభవన్ ఫంక్షన్ హాల్‌లలో యూనియన్ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈసందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్‌లపై చిన్నచూపు ప్రదర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పుటమీ టెస్ట్, ఎఎన్సీ టార్గెట్‌లను రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. అందరి బాగోగులు చూసే ఆశావర్కర్‌ల ఆరోగ్యాలు పాడవుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. టార్గెట్‌లు నేరవేర్చకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేయాలని హెచ్చరిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఆశావర్కర్లు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, నాయకులు లక్ష్మి, శశికళ, నందమ్మ, శ్యామల, శశిరేఖ, గంగ, ప్రశాంతి, విఠ్ఠాబాయి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాంగ్రెస్‌పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**

**నర్సాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దన్నారు. జిల్లాలో వాగులు, వంకలు, చెరువులు, మత్తడులు పొంగి పొర్లుతున్నందున ఎవరు కూడా వాటిని దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. మెదక్ జిల్లాతో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయించి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పాఠశాలల్లోనూ సంఘ భవనాల్లోనూ వారికి పునరావాసం కల్పించాలన్నారు. ఇంకా రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన స్థానిక కాంగ్రెస్ నాయకులు స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హల్దీ ప్రాజెక్టుకు గంగపూజ నిర్వహించిన ఎమ్మెల్యే



హల్దీ ప్రాజెక్టుకు గంగపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తదితరులు

**వెల్దుర్తి. ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ఉమ్మడి మండలంలోని కొప్పుల పల్లి గ్రామం వద్దగల హల్దీ ప్రాజెక్టులో నీరు భారీగా చేరడంతో ఉప్పొంగిపొర్లుతుంది. దీంతో మంగళవారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హల్దీ ప్రాజెక్టు వద్దకు చేరుకొని గంగా పూజలు నిర్వహించి నిర్వహించారు. అలాగే ఉప్పు లింగాపూర్ గ్రామ వద్ద గల బ్రిడ్జిపై నుండి నీరు భారీగా చేరి, ప్రవహిస్తుండడంతో అక్కడ సైతం ఎమ్మెల్యే చింతల లక్ష్మారెడ్డి గంగపూజ నిర్వహించి హల్దీ ప్రాజెక్టు పరిసరప్రాంత ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండి పంటలు సస్యశ్యామలంగా పండాలని ఆమె కోరారు. అలాగే మాసాయిపేట మండలంలోని పార్టీలీడర్ షాపును సందర్శించి రైతులకు ఎరువులు సక్రమంగా అందజేయాలని వారికి అవసరం ఉన్న బస్తాలను ఇవ్వాలని ఆమె తెలిపారు. రైతులకు కావాల్సిన యూరియాను సరిపడా చేసినట్లయితే రైతులు తిరగాల్సిన అవసరం లేదని అందుకు రైతులకు కావలసినవి సరఫరాచేయాలని ఆమె ఫర్టిలైజర్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్‌గౌడ్, ఎంపిటిసి మోహన్‌రెడ్డి, నాకు కోదండ కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, స్టేషన్ శ్రీనివాస్. భూమేష్, అశోక్‌గౌడ్, నాగరాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లుకూలిన పేదలను ఆదుకోవాలి

**-తహసీల్దార్‌కు వినతిపత్రంసమర్పించిన బిజెపి ఓబిసి రాష్ట్రఉపాధ్యక్షుడు**



తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న పాపగారి రమేశ్‌గౌడ్

**నర్సాపూర్ ఆగస్టు 19, ప్రభాతవార్త:**
వర్షానికి ఇళ్లు కూలిన పేదలను ఆదుకొని వారికి నర్సాపూర్‌లో సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ అధ్వర్యంలో నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈమేరకు ఇటీవల కురిసిన ఎడతెరిపిలేకుండా కురిసినవర్షాలకు మండలపరిధిలో నర్సాపూర్ మున్సిపాలిటీపరిధిలో శిథిలమైపోయిన ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి. దీంతో ఇల్లుకూలిన పేదలు తలదాచుకోవడానికికూడా వీలులేకుండా పోయింది. అంతేగాక ఈవర్షాలకు రోడ్లు ధ్వంసం అయ్యి రాకపోకలకు ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈమేరకు ఇళ్లు కూలిపోయిన వారిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బిజెపి నర్సాపూర్ మండల అధ్యక్షుడు నీలి నాగేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నీరుడు చంద్రయ్య ఆధ్వర్యంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధనయక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని బిజెపి నాయకులతో కలిసి మండల పరిధిలోని గ్రామాల్లో నర్సాపూర్ మున్సిపాలిటీపరిధిలో పర్యటించారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు నీలి నాగేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నీరుడు చంద్రయ్యలతోపాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగతాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, మాజీ కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, టౌన్ సెక్రటరీ సంఘసాని రాజు, జనరల్ సెక్రెటరీ బోర్వెల్ రాంరెడ్డి, ఎస్టీమోర్చా మాజీ మండల అధ్యక్షుడు సంతోష్‌నాయక్, బూత్‌కమిటీ అధ్యక్షులు గణేష్‌ప్రసాద్, శ్రీనివాస్, మహేష్, నరేష్, శ్రీశైలం మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రం



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండలంలోని రోడ్లు మురికి కాలువలు ఇతర సమస్యల పైన స్థానిక తహసీల్దార్ బాలలక్ష్మికి మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు దాసు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం సమస్యలను ఆమెకు వివరించారు. ప్రభుత్వాలు సత్వరమే ప్రజలకు అసౌకర్యాలు లేకుండా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసు, మాజీ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీవర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపిడివో సత్తయ్య**



ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న ఎంపిడివో సత్తయ్య

**కొండాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
గత వారంరోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా కొండాపూర్ చెరువు అలుగుపారుతుందని గ్రామస్థులద్వారా తెలుసుకొని మంగళవారం ఎంపిడివో ఎం.సత్తయ్య అలుగుపారుతున్న దృశ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని అన్నారు. కొండాపూర్, తెర్పోల్ మధ్యగల బ్రిడ్జి పైనుండి నీరు పెద్దమొత్తంలో ప్రవహిస్తుంది కాబట్టి బ్రిడ్జి పైనుండి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అటువైపు రాకూడదని హెచ్చరికలు జారీచేశారు. ఆ ప్రవాహంలో చేపలు పట్టడానికి వెళ్ళకూడదని ఇరుగ్రామాల ప్రజలకు హెచ్చరించారు. ఆయనవెంట మండల అధికారులు వున్నారు.

## సహాయ ఉపకరణాలు గుర్తింపు శిబిరం

**-పాల్గొన్న శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి**



దివ్యాంగ విద్యార్థులతో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భవితాకేంద్రంలో మంగళవారం దివ్యాంగవిద్యార్థులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనే మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మోడల్ భవితసెంటర్‌గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారులకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగుల కోసం సదర శిబిరం క్యాంపు కోసం సంగారెడ్డికి వెళ్ళాల్సివస్తుందని, సదరశిబిరాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తదితర మండల ఎంఈఓ, దారం శంకర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్, పండరి రెడ్డి, మాజీఎంపిటిసి, అశోక్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌ల అందచేత

**సిర్గాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కిషన్‌నాయక్ తండాలోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు పోషకులు చందాలు వేసుకుని విద్యార్థుల పేరుతోగల స్పోర్ట్స్ యూనిఫాంలను మంగళవారం అందచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంజుల దేశ్‌పాండే, రమేష్, సునీత, పండరి, శివకుమార్, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎఐపిఎంఎ విజ్ఞప్తి



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎఐపిఎంఎ నాయకులు సాయిప్రసాద్, సయ్యద్‌ముస్తఫా తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రైల్వేలో పనిచేస్తున్న పాయింట్స్‌మెన్‌ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐపిఎంఎ నాయకులు మంగళవారం కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆల్‌ఇండియా పాయింట్స్‌మెన్ అసోసియేషన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీడియా ఇంచార్జ్ సాయిప్రసాద్, ఎస్‌సిఆర్ జోనల్ ప్రెసిడెంట్ సయ్యద్‌ముస్తఫా, డివిజనల్ సెక్రటరీ జి.కృష్ణ, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ ఎ.సురేశ్, సెక్రటరీ స్టేషన్ బ్రాంచ్ కె.క్రాంతికుమార్, సభ్యులు బి.ప్రవీణ్‌కుమార్‌లు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తమ సమస్యలను వివరించారు. బిజెపి సెంట్రల్ ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ ద్వారా ఎఐపిఎంఎ సికింద్రాబాద్ డివిజన్ సభ్యుల బృందం మంత్రిని కలిసి మెమోరాండం సమర్పించగా డిల్లిలో కేంద్ర రైల్వేమంత్రితో కలిసి చర్చించేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. భారత రైల్వేలలో పాయింట్స్‌మెన్ వర్గం ఎలా పనిచేస్తుందో, 12 గంటల డ్యూటీలు, రిస్క్, హార్డ్‌షిప్ అలవెన్స్, 4 గ్రేడ్ పే స్ట్రక్చర్‌ఫైల్ ప్రమోషన్‌లో పాయింట్స్‌మెన్ ఎలా చిక్కుకున్నారో వారు మంత్రికి వివరిస్తూ రైల్వేబోర్డులలో డిజి/హెచ్‌ఆర్ వద్ద ఉన్న పెండింగ్ ఫైల్‌పై తెలియజేశారు.

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల,ఆగష్టు19,ప్రభాతవార్త:-** మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి చెందిన గుర్రం సంతోభకు మంజూరైన 3లక్షల మంజూరు పత్రని మండల పార్టీ అధ్యక్షులు,ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భట్టు కిషన్‌రెడ్డితో కలిసి మంజూరు పత్రని అందజేశారు.గుర్రం సంతోభకు గుండె ఆపరేషన్‌కు అవసరం అయిన నిధుల మంజూరు పత్రని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవ్‌పూర్ పాఠశాలకు ప్రహరీగోడ మంజూరు చేయించండి

**- ఎమ్మెల్యేను కలిసి సమస్యను తెలిపిన యువనాయకుడు**



ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరిస్తున్న యువ నాయకుడు నర్సింహ్మా.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 19, (ప్రభాతవార్త) :** విద్యార్థుల భవిష్యత్‌కు పునాది వేసే ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని గ్రామ యువనాయకుడు బాగళ్ల నర్సింహ్మా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొందుర్గు మండలం మహదేవ్‌పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు నర్సింహ్మా కలుసుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడను నిర్మించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విడతలో ప్రహరీగోడల నిర్మాణాలను కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం యువ నాయకుడు నర్సింహ్మా మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు, అంగన్‌వాడీకి ప్రహరీగోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్పందించి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని ఆయన తెలిపారు.

## దళిత యువకుడిపై దౌర్జన్యం చేసిన వారిపై అట్రాసిటీ నమోదు చేయాలి

**కొడంగల్,అగష్టు 19ప్రభాతవార్త**

హైద్రాబాద్ మొండ మార్కెట్‌లో దళిత యువకుడు సాయికిరణ్‌పై దౌర్జన్యంగా దాడి చేసిన మార్వాడిలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మొండ మార్కెట్‌లో నడిరోడ్డుపై పెట్టిన కారును పక్కకు తీయమని అడిగిన పాపానికి అకారణంగా దౌర్జన్యంగా దళితుడైన సాయికిరణ్‌పై కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన మార్వాడిలపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## కేబుల్ ఆపరేటర్ల ఆందోళన



షాబాద్‌లో విద్యుత్ స్తంభాలపై ఉన్న ఇంటర్నెట్ కేబుల్ ను కట్ చేస్తున్న విద్యుత్ అధికారులు, ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆపరేటర్లు.

**షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారులు కేబుల్ కటింగ్ తో ఇంటర్ నెట్ ,కేబుల్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెట్ కేబుల్ విద్యుత్ షాక్ తో నగరంలో ప్రమాదానికి గురై కొందరు ప్రాణాలు కోల్పోవడంతో విద్యుత్ స్తంభాలపై మంగళవారం విద్యుత్ అధికారులు షాబాద్ లో కేబుల్ కట్ చేయడం ప్రారంభించారు. దీనిపై నెట్, కేబుల్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ ఫైబర్ కేబుల్ తో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్నెట్ ఫైబర్ కట్ చేయడం వల్ల ఇంటర్నెట్, కేబుల్ టీవీ కనెక్షన్ ఆగిపోతాయన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కేబుల్ కనెక్షన్ వైర్ల్ కట్ కాకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు.

# కొమ్మోని బావికి బిటి రోడ్డు వేయాలని ధర్నా



గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న కొమ్మోని బావి మహిళలు

**యాచారం ఆగస్టు 19 ప్రభాతవార్త:** యాచారం మండలం నందివనపర్తి అనుబంధ గ్రామమైన కొమ్మోని బావి(బర్ల శివయ్యనగర్ )గ్రామానికి బిటి రోడ్ వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు.ధర్న సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామనికి వున్నా మట్టి రోడ్ బురదగా మారి ప్రజలు రైతులు విద్యార్థులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయంపై ఆ గ్రామాన్ని సందర్శించి సమస్య తెలుసుకుని గ్రామస్తులకు మద్దతుగా ఆందోళన చేపట్టినట్లు తెలిపారు.వర్షాలు పడుతూనే వున్నవి బురద ఇంకా ఎక్కువైంది 2రోజులైనా అధికారులు పట్టించు కొక పోవడం వలన ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయితీ ముందు 2 గంటల పాటు ధర్నా నిర్వహించారు.స్పందించిన గ్రామ ప్రత్యేక అధికారి డిఈ శ్రీనివాస్ మాతో ఫోన్లో మాట్లాడి ప్రస్తుతం బురద లేకుండా వెంటనే రేపటి వరకు మొరం పోయిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ద్వారా ధర్నా సందర్భంగా కూడా చెప్పడం జరిగింది.ధర్నా సందర్భంగా స్పందించి రోడ్ కు మొరం పోయటం ప్రస్తుతం మంచి పరిణామమే రేపటిలోగా రోడ్ పై మొరం పోయకపోతే మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.మొగుళ్ళ వంపు గ్రామం నుండి కొమ్మోనిబాయి గ్రామం మీదుగా బొల్లి గుట్ట తండ వరకు వున్నా రోడ్ 3కిలో మీటర్లు వుంది ఈ రోడ్ మొగుళ్ళ వంపు కొమ్మోని బావి నీళ్లి పోచమ్మ బొల్లి గుట్ట తండ గ్రామాల రైతులకు ప్రజలకు అందరికి అనుకూలంగా వుంది ఈరోడ్ వేస్తె యాచారం రావడానికి 4 కిలో మీటర్లు తగ్గుతుంది. ఈ రోడ్ కి కిలో మీటర్ వరకు కంకర కూడా వేసి వుంది కాబట్టిస్థానిక స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు మంజూరు చేసి వీటి రోడ్ వేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని కోరుతున్నామన్నారు. పెంక్షన్ ల కోసం వృద్దులు వికలాంగులు 3 కిలో మీటర్లు రావాలి అంటే ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి గ్రామనికి వెళ్ళి పెన్షన్స్ ఇవ్వాలి అంటే పంచాయితీ అధికారులకు ఇబ్బందిగా ఉందని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం జంగయ్య గ్రామస్తులు శ్రీరాములు సత్యం, శ్రీశైలం, సత్యనారాయణ, శ్రీశైలం, జంగయ్య, పెద్దులు , ఐలయ్య, యాదగిరి, శాంతి, హైమావతి , మంజుల లీలమ్మ పద్మమ్మ సుశీల పార్వతమ్మ అలివేలు మంజుల జయమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆటంకాలు ఎన్ని వచ్చిన అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- గత పాలకుల వల్లనే ఈ దుస్థితి
- 2వ వార్డులో పర్యాటించిన ఎమ్మెల్యే
- వార్డులో సమస్యలను విన్నవించిన ప్రజలు



కాలనీల్లోని సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్, తదితరులు.

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఆటంకాలు ఎన్ని వచ్చినా... అభివృద్ధి చేయాల్సిందే.. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిందే... అన్న లక్ష్యంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ పట్టణ అభివృద్ధి కోసం వర్షాన్ని సహితం లెక్క చేయకుండా పట్టణంలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో రాఘవేంద్ర కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, తిలక్ నగర్ కాలనీ, ఆఫీసర్ కాలనీ ఫేజ్ 2 కాలనీల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్, విద్యుత్, తదితర అధికారులు, పార్టీ నేతలతో కలిసి పర్యటించి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యలను స్వతహాగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలియజేస్తూ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా 2వ వార్డులోని కాలనీ వాసులు, ముఖ్యంగా చివరకు ఉన్న తిలక్ నగర్ కాలనీ వాసులు సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వీరిని మున్సిపల్, గత పాలకులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. పార్టీలకు అతీతంగా కాలనీవాసులంతా కలిసి మెలిసి వార్డులను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ నియంత్రికను సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామని, అదేవిధంగా ఒక పెద్ద దయాను ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను సరి చేయించడం జరుగుతుందన్నారు. సమస్యలను పట్టించుకోవాల్సిన గత పాలకులు విస్మరించడంతోనే నేడు ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద పనులు చేశామని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతునానసరని, అలాంటి మాటలు మానుకొని పనులు చేయాలని, సహకరించాలని ఆయన హితబోధ చేశారు. ఆఫీసర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, తిలక్‌నగర్ కాలనీలో ప్రజల అవసరాల కోసం చేపట్టబోయే అభివృద్ధి పనులను దసరా వరకు పూర్తి చేయనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అడిగిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని వారిని శాలువాలతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, అందె మోహన్, ముబారక్, ఖాదీర్, వార్డు ఇంఛార్జీ బచ్చలి నరేష్, రమేష్, జట్టు అనీల్, క్యాసెట్ శ్రీను, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు వినోద్‌కుమార్, ఆఫీసర్ కాలనీ ఫేస్ 2 శ్యామ్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, తిలక్ నగర్ కాలనీ వాసులు మున్న, మోబిన్, గఫూర్, అజహార్, తిరుపతిగౌడ్, అడ్వొకేట్ మల్లేష్, నర్సింలు, రామారావు, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, పార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

## రైతు ఋణమాఫీపై పోరాటం చేయాలని నిర్ణయం



శివారెడ్డిగూడలో ఋణమాఫీపై చర్చిస్తున్న నాయకులు, రైతులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో ఋణాలు పొందిన రైతులకు ప్రభుత్వం ఋణమాఫీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీశిరిడి సాయిబాబా సంస్థాన్ ఆవరణలో రైతు కంట్లం గౌరీశంకర్ (శంకరప్ప) అధ్యక్షతన మంగళవారం మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు సమావేశమై ఋణమాఫీపై చర్చించారు. ఈసందర్భంగా రైతు ఋణమాఫీ సాధన సమితి (ఆర్ఆర్ఎంఎస్ఎస్) పేరుతో గౌరీశంకర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ సొసైటీ రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సొసైటీలోని 1250 మంది రైతులకు ఋణమాఫీ తప్పకుండా చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని సొసైటీ చైర్మన్ రాంరెడ్డి ప్రకటించి కొన్ని నెలలు గడుస్తున్నా ఇప్పటికి అమలు కాలేదని విమర్శించారు. ఈనెల 23న ఎదులాబాద్‌లో రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల ఋణమాఫీ అమలు చేయడంలో సర్కారు నిర్లక్ష్యానికి నిరసనగా చేపడుతున్న పోరాటానికి ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలోని రైతులందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈసమావేశంలో ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, బిజెపి మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, మాజీ ఉపర్పంచ్ మాయ నరేశ్, రైతులు కోటిరెడ్డి, బీరెడ్డి రవీందర్‌రెడ్డి, కట్ట హరినాధ్‌రెడ్డి, కట్ట మధుసూధన్‌రెడ్డి, కొత్తకాపు జైపాల్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, బొంత జైపాల్‌రెడ్డి, ఎర్రోళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కేబుల్ వైర్లను కట్ చేయటం దారుణం

**..మేడ్చల్ మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షురాలు శైలజహరినాథ్**

**మేడ్చల్, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మేడ్చల్ పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఏకపక్షంగా విద్యుత్ స్థంభాలకు ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయటాన్ని మేడ్చల్ మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజహరినాథ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ చర్యల వల్ల కేబుల్ ఆపరేటర్లు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని, విద్యుత్ అధికారులు, ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని బిజెపి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ చర్యలు విద్యుత్ ప్రమాదాలను నివారించటానికి తీసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ ఈ పద్దతి సరైంది కాదని కేబుల్ ఆపరేటర్లు జీవనోపాధిని కోల్పోయేలా చేయటం సమంజసం కాదని ఆమె అన్నారు. ముందస్తుగా కేబుల్ ఆపరేటర్లకు వాటిని తొలగించే ముందు తగిన నోటీసు ఇవ్వాలని, వైర్లను తరలించటానికి లేదా సరిచేయటానికి వారికి తగిన సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. కేబుల్ ఆపరేటర్లకు ఆర్థికంగ నష్టం జరగకుండా, ప్రజలకు టివి, వైఫయి ఇంటర్‌నెట్ ఆ సేవల వల్ల ఇబ్బందులు కలుగకుండ చూడాలని అన్నారు. ఈ సమస్యకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని ఆమె అన్నారు. ఈ విషయంలో కేబుల్ ఆపరేటర్లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, వారిని ఆదుకోవాలని, ప్రజలకు సేవలు అందించేలా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని శైలజహరినాథ్ డిమాండ్ చేశారు. దీనిలో ఆమెతో పాటు బిజెపి ప్రధాన కార్యదర్శిలు కానుకంటి వంశీ విజయ్‌వంజరి, జాకట్ ప్రేమ్‌దాస్‌లు పాల్గొన్నారు.

## 24న జోగిపేటకు మందకృష్ణ రాక

**చౌటకూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఈ నెల 24న వృద్ధుల, వికలాంగుల, వితంతువుల పెన్షన్‌ల పెంపుకై నిర్వహిస్తున్న సభకు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజర వుతున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పెట్టిన మెనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని, పెన్షన్‌లు పెంచుతామని చెప్పి రెండేళ్లు గడియవస్తున్నా ఆ పెన్షన్‌ల ఊసే ఎత్తడంలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కార్య క్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, నాయకులు ఏర్పుల కృష్ణ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు, బుచేంద్ర కాకతీయ యూనివర్సిటీ నాయకులు ఎర్రోళ్ల పోచయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, మాజీ కౌన్సిలర్ సంతోష్, మాజీ ఎంపిటిసి సభ్యులు లింగయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రమేష్, యాదగిరి, నల్లోల ప్రవీణ్, ప్రశాంత్, రాజలింగం పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**సదాశివపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 186వ ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను సదాశివపేటలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బిట్ల రాజు మాట్లాడుతూ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అందరూ ఐక్యతతో ఉండి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో నూతన టెక్నాలజీ ప్రకారం కెమెరాలను ఉపయోగిస్తూ ఈవెంట్లు చేయాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమని అట్టి సంక్షేమ పథకంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు సభ్యునిగా చేరి ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి భరోసాగా ఉండాలన్నారు. ప్రతి ఫోటో, వీడియోగ్రాఫర్ కుటుంబానికి భరోసా పథకం తప్పనిసరి. రానున్న రోజుల్లో రాష్ట్ర సంఘం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కరుణాకర్, కాషా సంగమేశ్వర్, రుమాండ్ల రాజు, గొల్లపల్లి శ్రీనివాస్, రాఘవేందర్, శరత్, వీరేశం, అశోక్, మల్లేశం, విజయ్‌కుమార్, నరేష్, నాగారం రాము, తదితర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**సిర్గాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో మంగళవారం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రఫీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎస్ఐ మహేష్ ముఖ్య అతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫోటో, వీడియోగ్రాఫర్‌లు కిరణ్ రావు, నర్సాగౌడ్, సాయిలు, రాజాగౌడ్, మహేందర్‌గౌడ్, అంబదాస్, చిన్న, బల్బీమ్, విఠల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## వినాయన ప్రతిష్ఠాపనకు అనుమతి తీసుకోవాలి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఆగస్టు 27 జరుపుకునే వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠాపన చేసుకునే గణనాథుల మండపాల వివరాలను ముందస్తుగా పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. గ్రామంలో ప్రతిష్ఠించుకున్న లంబోదరుడి విగ్రహాలు చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఏకదంతుడి మండపాల వివరాలను పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి అనుమతిపొందాలని మండపాల నిర్వాహకులకు ఎస్ఐ సూచించారు.

## ప్రభుత్వ కాలేజీకి రూ.5 లక్షల విలువగల మెటీరియల్ అందజేత

**తలకొండపల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త:** కలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు 5లక్షల విలువగల మెటీరియల్స్ ను ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి అందజేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్య సంవత్సరం నుంచి నూతనంగా 130 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడంతో వారికి అరకురా సౌకర్యాలతో కాలేజీని నడుపుతున్నారు. దీంతో స్పందించిన ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి స్వగ్రామం తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామం కావడంతో తను చదివిన పాఠశాల కు తన వంతు సహకారంగా విద్యార్థులందరికీ ఉచితంగా డ్రెస్సులు, నోటు బుక్స్ లు , ఆట వస్తువులు, కుర్చీలు, బెంచీలు, బీరువాలు తదితర అన్ని వస్తువులతో కలిపి సుమారు 5 లక్షల విలువ గల మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తను ఈ మండల వాసిని అయినందున ప్రభుత్వ కళాశాలలోని సమస్యలుతనకు తెలుసని తమ మండలానికి మంచి పేరు ఉండాలని ఉద్దేశంతో స్వచ్ఛందంగా 5 లక్షల రూపాయల విలువ గల అన్ని రకాల మెటీరియల్స్ అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాధవరావు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో తలకొండపల్లికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైనప్పటికీ విద్యార్థులు అడ్మిషన్ పొందకపోవడంతో గత సంవత్సరం నడపలేదని, ప్రస్తుతం ఈ కళాశాలలో అడ్మిషన్ కొరకు అవిశ్రాంతంగా పనిచేసి 130 మంది విద్యార్థులను చేర్పించిన అడ్మిని డ్రైవ్ షణ్ముఖ రెడ్డిని సందర్భంగా ఆయన అభినందించారు.

## విశ్వవిశ్వాని విద్యార్థినికి బంగారు పతకం



తూంకుంటలోని విశ్వవిశ్వాని విద్యార్థిని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బంగారు పతకం అందుకున్న దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలకు చెందిన విద్యార్థిని ఎన్.చిన్నారి ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో ఎంబిఏ ఫైనాన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చాటినందుకు బంగారు పతకం అందుకుంది. మంగళవారం తూంకుంటలోని ఆ కళాశాల చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య ఈ విషయాన్ని తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఎంబిఏ ఫైనాన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ శ్రీనివాసన్,వైస్‌చాన్స్‌లర్ కుమార్ మొలుగారంల చేతుల మీదుగా విశ్వవిశ్వాని విద్యార్థిని ఎన్.చిన్నారికి ప్రొ.సముద్రాల సత్యనారాయణ మూర్తి మెమోరియల్ బంగారు పతకాన్ని బహుకరించారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ విశ్వవిశ్వాని విద్యార్థుల యొక్క ప్రతిభ పాఠవాలకు ఇది తలమానికం అన్నారు. ప్రపంచంతో పోటీ పడే తత్వంతో విద్యార్థులను తీర్చిదిద్దటం విశ్వవిశ్వాని ప్రత్యేకత అని ప్రసిడెంట్ జిఎస్ఎస్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఉన్నత విద్యను బోధించటంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఎంతో మంది వ్యాపారవేత్తలను అందించిన సంస్థ విశ్వవిశ్వాని అని డైరక్టర్ అడ్మిషన్స్ రామకృష్ణ చిన్నం అన్నారు. తమ విద్యార్థికి బంగారు పతకం రావటం చాలా సంతోషంగా ఉందని డైరక్టర్ డాక్టర్ మదన్‌మోహన్, ప్రిన్సిపల్ డా.ఎస్.శ్రీకాంత్, అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు.

## గణేష్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**



అధికారులతో కలిసి పత్తికుంటను సందర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**అత్తాపూర్ ఆగస్టు19,ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని పతికుంటను వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... గణేష్ నవరాత్రుల సందర్భంగా పత్తికుంటలో గణేష్ నిమర్జన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. రహదారి పొడవునా లైటింగ్ తో పాటు గణేష్ నిర్వాహకులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.జిహెచ్ఎంసి సిబ్బంది పతికుంట పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు ఉన్నతాధికారులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎసిబి శ్రీనివాస్,ట్రాఫిక్ డిసిపి బాలజీ,సిప క్యాస్ట్రో, ఇతర అధికారులు, బిజెపి నేతలు మల్లారెడ్డి,బాల్ రెడ్డి,విజయ్, కాంగ్రెస్ దయానంద్,పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతుని పరామర్శిస్తున్న బిఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి శంకర్

**తలకొండపల్లి ఆగస్టు 19 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన బిక్షమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం నాడు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ పరామర్శించి చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు, మల్లేష్ 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిక్షమయ్య లేని లోటు కుటుంబానికి తీరనిదని బిక్షమయ్య మృత్యువున్నదం బాధాకరమని సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాడేమోన్ రవి స్వామి గౌడ్ బాలకృష్ణ యాదయ్య శీను హరికృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE XXVI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.P.No. 286 of 2024**

**BETWEEN: -**
Sundri and another ...Petitioners
V/S
Sreenidhi Associates and others ...Respondents

To
R-1
Sreenidhi Associates, rep by its owner, Tiruvaipati Rajesh, R/o H.No. 1-53, and 1-53/1, Plot No. 43/44, Maruthi Nagar, Road No.2, Ghatkesar, Medchal District. (owner of the crime vehicle lorry bearing No. AP.27.TZ.2016)

Please take notice that the petitioners herein have filed the above O.P.No. 286 of 2024, claiming compensation against you and others. The said case is posted on 01-09-2025 for your appearance either in person or through an Advocate. If failed to appear before the Hon'ble Court the said date at 10.30 A.M. the matter will be heard and decide exparte

**(BY ORDER OF THE COURT)**
**M.VENKATAIAH ADVOCATE**
O/o Sree Nilayam, 1st floor, H.No. 3-10-10/A, Gokhale Nagar, Library Lane, Ramanthapur, Hyderabad.
**Mobile No. 98482 55392**

## నాయీ బ్రాహ్మణ సంఘానికి స్థలం కేటాయించాలి



**మంచాల, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
మంచాల మండలం నాయి బ్రాహ్మణ సంఘం స్థలం కేటాయించాలని పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు మంగళవారం మండల తహసిల్దార్ యం వివి ప్రసాదరావుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అశ్వాల బాల్ రాజ్, గౌరవ అధ్యక్షులు ఎన్నిధుల సురేష్, ప్రధాన కార్యదర్శి అశ్వల వెంకటేష్ ,కోశాధికారి దేవరకొండ రమేష్, ఉపాధ్యక్షులు ఆమంచ జగన్, చైర్ పర్సన్ మదుపు వెంకటేష్, అశ్వాల నరసింహ, సహాయ కార్యదర్శి ఆమంచ సురేష్, సలహాదారులు ఎన్ను ధూల మహేష్, అశ్వాల ముత్యాలు, అశ్వాల యాదగిరి, అశ్వల రఘు, అశ్వాల రాజు, అశ్వాల మదుపు బాలరాజ్, అశ్వలశీను, ఆమంచ రాజు, అశ్వల జగన్,ఆమంచ రంజిత్, ఆమంచ రాములు, దేవరకొండ ఆంజనేయులు, అశ్వాల బాలరాజ్, రాచకొండ సురేష్, దేవరకొండ బాలరాజ్, అశ్వల జంగయ్య, జంపాల శంకర్, దేవరకొండ నితిన్, ఆమంచ మల్లయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ విడుదల




**మంచాల ,ఆగస్టు 19, ప్రభాతవార్త :**
మంగళవారం లోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పాల్ రెడ్డి పిలుపు మేరకు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సెప్టెంబర్ ఒకటో తారీఖున జరిగే సి పి ఎస్ రద్దు మహాధర్న కార్యక్రమం పోస్టర్ ను మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ మొగిలి వెంకటేష్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోనగారి కృష్ణారెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, రాష్ట్ర , జిల్లా బాధ్యులు సురేందర్ రెడ్డి, బాషయ్య, ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షులు వర్కల పరమేష్,మండల గౌరవ అధ్యక్షులు జావీద్ , మండల కార్యవర్గ సభ్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పాల్గొని సెప్టెంబర్ ఒకటి తారీకున మహా ధర్నా పోస్టర్ ను విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో పాల్గొని మహాధర్నను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. మండలంలోని ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1వ తారీఖున మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చౌదర్‌పల్లిలో పొలం బడి




చౌదర్పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

**యాచారం,ఆగస్టు19, ప్రభాతవార్త**
యాచారం మండలం పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సమన్వయంతో కూరగాయల సాగు చేసే రైతుల 2వ పొలం బడి కార్యక్రమం లో భాగంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ బసవన్నప్ప పర్యవేక్షణ లో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి, మండల వ్యవసాయ అధికారి రైతులకు కూరగాయల పంటలలో సమగ్ర సస్య రక్షణ అవసరం గురించి అవగాహన కల్పించారు. లింగకర్షక బుట్టల, మిత్ర పురుగులు ఉపయోగం సస్య సంరక్షణలో దాని ప్రాముఖ్యత, పురుగుల వివిధ దశల గురించి, శత్రు పురుగుల గురించి వివరించారు. అదేవిధంగా రైతులకు ఎరువుల అవసరానికి అనుగుణంగా వాడుతూ, అవసరమైన నూతన సాంకేతిక పద్ధతులైనా నీటిలో కరిగే ఎరువులైన నానో యూరియా, 19 19 19 ఎరువులను పిచికారి వివరించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ ఎస్ ఓ సురేష్, రుక్మిణి, హెచ్ ఈ ఓ రాధ, వ్యవసాయ విస్తరణ అధికారి రఘునాథ్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం విజయవంతం




శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు

**కొడంగల్,అగష్టు 19ప్రభాతవార్త**
కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం విజయవంతమైంది. మంగళవారం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులు హరినాథ్‌నెహ్రు అద్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాలకు చెందిన 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించిన 14 మందికి ఐఓఎల్ శస్త్ర చికిత్సల నిమిత్తం మహబుబ్‌నగర్‌లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. కాగా ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి లయన్స్‌క్లబ్ అద్వర్యంలో డాక్టర్ సాకేత్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి భీమ్‌రాజ్, సంయుక్త కార్యదర్శి కానుకుర్తి రమేష్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్,అగష్టు 19ప్రభాతవార్త**
ఓటరు జాబితాపై స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ స్దాయి అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం స్దానిక తహశీల్దార్ విజయ్‌కుమార్ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఓటరు జాబితా సవరణ,18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు నూతన ఓటర్లుగా నమోదు తదితర అంశాలపై చర్చించారు. అలాగే రాజకీయ నాయకులు పోలింగ్ బూత్‌ల వారిగా బీఎస్‌ఏలను నియమించుకోవాలన్నారు. సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు ఆర్. మోహన్‌రావు, రమేష్‌బాబు, ఆసీఫ్‌ఖాన్, రాము, ఏకే. యుసుఫ్, శ్యాంసుందర్, తలారీ శేఖర్, ఇందనూర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించిన రెవెన్యూ అధికారులు

- ఆగని ఎసిబి దాడులు
- కటకటాలెక్కిస్తున్న కళ్లుతెరవని రెవెన్యూ శాఖ
- అడుగడుగునా అవినీతి.. సర్వత్ర విమర్శలు



ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ ఆమనగల్ తహసీల్దార్ లలిత, సర్వేయర్.



గతంలో ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున(ఫైల్‌ఫోటో)

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంగళవారం పలు రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు రెవెన్యూ అధికారులపై దాడులు జరిపి అవినీతికి పాల్పడుతున్న పలువురు అదికారులను వారు పట్టుకున్నారు. మంగళవారం ఉదయం నుంచే జరిగిన ఈ దాడులు జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా కలకలంరేపింది. ఈ దాడులతో అనేకమంది రెవెన్యూ అదికారులు ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకోవడం, కొంతమంది ఆకస్మాత్తుగా కార్యాలయాల నుండి వెళిపోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. సాక్షాత్తు జిల్లా కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, ఆయా సెక్షన్‌లలోపనిచేస్తున్న అధికారులు ఈ సంఘటనలతో ఉలికిపాటుకు గురైయ్యారు. జిల్లా పరిధిలోని ఆమనగల్ రెవెన్యూ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి స్థానిక తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరో సంఘటన వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూర్ మున్సిపాలిటీలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని సైతం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఒకేరోజు ఉమ్మడి జిల్లాలో ఈ రెండు సంఘటనలతో జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు ఆందోళనకు గురైయ్యారు. గత సంవత్సర కాలంలో వరసగా జిల్లాలో ఏసీబీ అధికారులు పలు దఫాలుగా రెవెన్యూ కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తూ ఎమ్మార్వోలను, ఇతర విభాగాలకు చెందిన అదికారులపై దాడులు నిర్వహిస్తున రెవెన్యూ శాఖలో మాత్రం ఏమాత్రం భయం, భక్తీ అంటూ లేకుండా ఇష్టానుసారంగా అవినీతికి ఆక్రమాలకు అడ్డాలుగా మారుతున్న ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి బాగోతంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తున్నప్పటికి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో పాటు జిల్లాలో పనిచేస్తున్న అదనపు కలెక్టర్లు, ఆర్డీవో స్థాయి, క్రిందిస్థాయిలో ఎమ్మార్వోలకు పలుసార్లు హెచ్చరికలు చేస్తూ స్వయంగా వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికి రెవెన్యూ శాఖలో మాత్రం అవినీతి ఆక్రమాలు మాత్రం ఆగడం లేదనడానికి వరుసగా జరుగుతున్న ఈ ఏసీబీ దాడులే ఒక ఉదాహారణగా పేర్కొనవచ్చు. కల్వకుర్తి ఆమనగల్ డివిజన్‌లో తలకొండపల్లి మండల తహసీల్దార్‌పై ఏసీబీ అధికారులు దాడిచేసి రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. ఈ సంఘటన మర్చిపోక ముందే ఆమనగల్ పై మంగళవారం ఏసీబీ అదికారులు దాడులు నిర్వహించి అధుపులోకి తీసుకున్న సంఘటన చూస్తుంటే జిల్లాలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఎమ్మార్వోలు మాత్రం డబ్బులు తీసుకోవడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయడంలేదని స్పష్టమవుతుంది. ఇక రెవెన్యూ శాఖలే కాకుండా జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులపై కూడా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికిని అవినీతిలో మాత్రం తామేమి తక్కువ కామంటూ ప్రతి శాఖలో ఎవరో ఒక అధికారి అవినీతి అదికారులకు దొరుకుతూ కటకటాలపాలవుతున్నారు.

# యాచారంలో ఆశావర్కర్ల ధర్నా

**యాచారం ఆగస్టు 19 ప్రభాతవార్త**
తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఆశ వర్కర్ల సమస్యలపై ఆసుపత్రి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని. ఆగస్టు నెల పారితోషికాలు ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలన్నారు. నిర్దిష్టమైన వేతనం రూ.18,000 ,2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు మల్ నిరవధిక సమ్మె చేశారన కోటి సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్ధిష్టమైన హామీలను ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం కోటి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు వెంటనే ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యాచారం మండల నాయకురాలు శోభ రాణి, సుశీల ,నరసమ్మ ,లలిత, స్వాతి, పద్మ ,ఎల్లమ్మ, బాలామణి, సైదమ్మ, నాగమణి ,లక్ష్మి ,గరిష, రమాదేవి ,గోవిందమ్మ, లలిత ,అస్మదవేగం, వైదేవి, అలవేలు, నరసమ్మ, బాలమ్మ ,పద్మ, మంజుల, రమాదేవి, అంజమ్మ పాల్గొన్నారు..




యాచారం ఆసుపత్రి వద్ద సమ్మె నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

# నూనే గింజల సాగుతో మంచి లాభాలు

**భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా మతూర్**

**షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
నూనె గింజల సాగుతో రైతులకు మంచి లాభాలు చేకూరుతాయని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ మతూర్ అన్నారు. భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో షాబాద్ మండలం లోని రేగడి దోస్వాడ గ్రామంలో నూనే గింజల సాగు పై అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకం లో భాగంగా నూనే తీసే యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూనే గింజల సాగు తో రైతులకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. అధిక దిగుబడి నిచ్చే విత్తనాల అధివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ మొదలైన అంశాల పై విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వొంగూరు విజయ్ భాస్కర్ రెడ్డి, సి ఈ వో చందనలు మాట్లాడుతూ. సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు తో రైతుల కు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. అలాగే ఈ సందర్భంగా డా. జి. డి సతీశ్ కుమార్ నూనె గింజల సాగు లో చేసి యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించి, షెడ్యూల్ కులాల ఉప పథకం ద్వార రైతులకు అందిస్తోన్న సేవలను వివరించారు. వయ్యారిభామ కలుపు మొక్కల వలన మనుషులకు, మరియు పశులకు పర్యావరణనికి జరిగే నష్టాల గురించి డా. సురేశ్ వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్, సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు లింగం, కూర వెంకటయ్య, మల్లా రెడ్డి, అంజయ్య, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, మాణిక్యం, మాధవ రెడ్డి, ముద్దెం గూడ, బొబ్బిలి గామ, తిరుమలాపూర్, మిట్టకంకల్, రైతులు పాల్గొన్నారు.



నూనే తీసే యంత్రాన్ని ప్రారంభించిన అధికారులు

## గట్టుఇప్పలపల్లి పిహెచ్‌సిని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

### విధులకు డుమ్మా కొట్టిన డాక్టర్ సైదమ్మ



గట్టు ఇప్పలపల్లిలోని పిహెచ్ సిలో రికార్డు పరిశీలిస్తున్నఎమ్మెల్యే కశిరెడ్డి

**తలకొండపల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గట్టుప్పలపల్లి గ్రామంలో సోమవారం నాడు ఏదుల వెంకటయ్య అనే వ్యక్తి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం నాడు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి వ్యక్తిగతంగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యుల సిబ్బంది తదితర వివరాలపై హాజరైన ఫార్మసిస్ట్ ఆఫీసర్ మల్లేష్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో డాక్టర్ సైదమ్మ విధులకు ఎందుకు రాలేదని ఆస్పత్రిలో డాక్టర్ సైదమ్మ విధులకు ఎందుకు రాలేదని అడగగా తమకు ఎలాంటి సమాచారం లేదని ఎమ్మెల్యేకు సమాధానం ఇచ్చారు. దీంతో వెంటనే జిల్లా డి ఎంహెచ్ ఓ వెంకటేశ్వరరావు కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్ సైదమ్మ డిఎంహెచ్‌ఓ ఆఫీస్ లో నే ఉందని తెలిపారు. విధులకు గైర్వాజరైన వైద్య సిబ్బందిపై వెంటనే మెమో ఇస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డీఎంహెచ్‌ఓ కు ఆదేశించారు. గట్టుప్పలపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయంలో గత కొంతకాలంగా వైద్య సిబ్బందిపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేసి చేసినట్లు పలువురు తెలియపరిచారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదే రేణు, మీ న్నాల డేవిడ్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, రాజశేఖర్ రాములు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం కృషితో ఎదగాలి




జీవనోపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో మహిళలు, శిక్షణ నిర్వాహకులు

**షాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
మహిళలు స్వయంకృషితో ఎదిగి, కుటుంబాభివృద్ధిలో పాలు పంచుకోవాలని వెల్స్పన్ సిఎస్ ర్ హెడ్ సురేఖ అన్నారు. వెల్స్పన్ ఫౌండేషన్, యం ఎస్ యం ఈ, ఎఎల్ ఈ ఎల్ పి సంయుక్త అధ్వర్యంలో మహిళల జీవనోపాధి నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక అవగాహన సదస్సును ఎఎల్ ఈ ఎ పి సంస్థ డైరెక్టర్ మాధవి, యం ఎస్‌యం ఈ జిల్లా కోఆర్డినేటర్ ఖాసిం, రిసోర్స్ పర్సన్ శైలజల తో కలిసి మంగళవారం హైతాబాద్, చిన్నసోలిపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు స్వయంకృషితో ఎదగాలన్నారు. మహిళల అభ్యున్నతికై వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల జీవనోపాధి నైపుణ్యాభివృద్ధి కోసం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, అలాగే గ్రామీణ స్థాయిలో మహిళలు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని ఉపాధిని పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే 15 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, రోజూ పూర్తి హాజరు అవసరం అని తెలిపారు. శిక్షణలో భాగంగా వివిధ రకాల నైపుణ్యాలు, మార్కెట్ లింకేజీల గురించి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ చిట్కాలు వంటి అంశాలను నేర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్స్పన్ ఫౌండేషన్ సిబ్బంది భద్రయ్య, పవన్ కుమార్, శ్వేత, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే యాచారంలో వినాయక ఉత్సవాలపై అవగాహన కార్యక్రమం

**యాచారం ఆగస్టు 19 ప్రభాతవార్త**
వినాయక ఉత్సవాలు శాంతియుతమైన వాతావరణంలో నిర్వహించాలని యాచా రం ఎస్ హెచ్ ఓ నందీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఓ ప్రకటన తెలుపు తూ.. వినాయక ఉత్సవాలపై అవగాహన కల్పిస్తూ నేడు సాయి శరణం గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండపాల నిర్వాహకులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు హాజరై అవగాహన పొందాలని సూచన చేశారు.

## శాంతియుతంగా పండగ జరుపుకోవాలి

**జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 19, (ప్రభాతవార్త):**
రాబోయే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగ జరుపుకోవాలని రూరల్ సిఐ నర్సయ్య అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఏర్పాటు చేసిన శాంతిసమావేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గల యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, గణపతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న మండపాలకు అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సంబంధిత విద్యుత్ అధికారుల వద్ద అనుమతులు తీసుకుని వాడుకోవాలని అన్నారు. పూజ సమయంలో ఎలాంటి అవాంచనియ సంఘటనలు చోటు చేసుకోకుండ చూసుకోవాలని అన్నారు. నిమజ్జన తేదిలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సిఐ నర్సయ్య

## పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం



నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాజారత్నం

**ధారూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
భారీ వర్షాలకు కురుస్తున్న నీరు పంట పొలాల్లో నిల్వ ఉండకుండా చూడాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం అన్నారు. మంగళవారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కురుస్తున్న భారీ వర్షానికి పంట పొలాల్లో నీరు నిలిచి ఉంటే పంటకు తెగుళ్ల వస్తాయని చెప్పారు. తెగులు వస్తే నివారణ కోసం మరోలాక్సిన్ మందు మొక్క బాగా తడిచేటట్టు దగ్గర పోయాలని అన్నారు. రైతులు యూరియా బస్తాలు వాడటం తగ్గించాలని లిక్విడ్ నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మం డల వ్యవసాయ అధికారి సూర్యప్రకాష్, కోటపల్లి వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి, బట్వారం వ్యవసాయ అధికారిని శ్యామ్య, ధారూర్ ,కోటపల్లి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌పై రాజకీయాలు చేయడం తగదు : రామన్న

**దోమ. ఆగష్టు 19 ప్రభాతవార్త**
బిసి రిజర్వేషన్‌పై రాజకీయ నాయకులు చేస్తున్న డ్రామాలు తగవని తెలంగాణ సామాజిక ఉద్యమ వేదిక సంఘం ప్రదాన కార్యదర్శి రామన్న మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలో కొన్ని వర్గాల నాయకులు బిసిలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బిసి నాయకులను, బిసి ప్రజలను రెండు వర్గాలుగా చేసి వారి వారి పార్టీలలో తిప్పుకుంటు బిసిలకు ప్రత్యేక రిజర్వేషన్ అంటు బిసి ప్రజలకు ఆశచూపి మోసగిస్తున్నారని తెలిపారు. ఇదంతా పార్టీ నాయకులు పబ్బం గడపాడానికే తప్ప ఒరిగేది లేదని, ఈ విషయంపై బిసి నాయకులు, ప్రజలు ఆలోచించాలని సూచించారు. జనరల్ స్థానంలో బిసిలు పోటి చేయుటకు సిద్దంగా ఉండాలని అప్పుడే బిసిలు రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. బిసిలకు సామాజికంగా, రాజకీయంగా అన్నివిదాలుగా పూర్తి మద్దతు తెలిపేందుకు రాష్ట్ర సామాజిక తెలంగాణ ఉద్యమ వేదిక సంఘం ముందు ఉంటుందని తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ధారూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**
ధారూర్ మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన బ్యాగరీ అంతమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించింది. దీంతో విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జోగు మురళి, డి రాజేందర్, మాజీ సర్పంచ్ భీమ్షన్ చారి, ఎం .నరేందర్ పటేల్ ,ఎల్ఐసి నర్సింహారెడ్డి, ఉదయ్ కుమార్ , శ్రవణ్ కుమార్, ఒగ్లాపురం శ్యామ్, వెంకటయ్య, రామ్ చరణ్, సిహెచ్ జనార్ధన్, ఎన్ అశోక్, జి శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గట్టేపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామస్తులు